బొడ్రాయి

'బొడ్రాయి' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

అభివృద్ధి పరుగులు ఆగొద్దు

1952 నుంచి 2014 వరకు తెలంగాణ ప్రాంతాన్ని ఎక్కువగా పరిపాలించింది కాంగ్రెస్ పార్టినే. అందులోనూ ఆంధ్ర కాంగ్రెస్ నేతలు తెలంగాణకు అన్యాయం చేసి, అభివృద్ధిని పట్టించుకోక గాలికొదిలేశారు. తాగునీళ్లు లేవు, సాగునీళ్లు లేవు.. వానలు పడితే అంతంత మాత్రం పంటలు.. లేదంటే కరువు. కనీసం పశువులు తాగడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి. వ్యవసాయం గిట్టుబాటు గాక, బ్యాంకుల్లో, బయట వడ్డీకి తెచ్చిన డబ్బులకు మిత్తీలు కట్టలేక వేలాది మంది రైతులు పొలం గట్టున ఉండే తుమ్మ చెట్టుకో, వేప చెట్టుకో ఉరిపోసుకునే దయనీయ పరిస్థితి. 'పల్లె పల్లెనా పల్లేర్లు మొలిసె' అంటు కవులు నాటి స్థితిని పాటలుగా పాడారు. కాంగ్రెస్ పాలకులు తెలంగాణకు నదీజలాల్లో, నిధుల కేటాయింపుల్లో, నియామకాల్లో తీవ్ర అన్యాయం చేశారు.

ఏండ్ల తరబడి ఆంధ్ర పాలకుల చేతిలో మోసపోయిన తెలంగాణ ప్రజలు తమకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలని భావించారు. అక్కడి నుంచి పుట్టిందే తొలిదశ తెలంగాణ పోరాటం. ఈ ఉద్యమంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు .కానీ.. ఆంధ్రపాలకులు తెలంగాణను ప్రత్యేక రాష్ట్రం చేయనీయలేదు. 2001లో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని తన భుజాలకెత్తుకున్న కేసీఆర్.. గాంధేయమార్గంలో మలిదశ తెలంగాణ ఉద్యమం చేసి, 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని చావు నోట్లో తలబెట్టి ఆరు దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేశారు. తెచ్చిన తెలంగాణను ఎవరి చేతిలో పెట్టినా.. ఉద్యమ ఆకాంక్షలు నెరవేరబోవని భావించి ఉద్యమనాయకుడే.. ముఖ్యమంత్రిగా పదేండ్లలో తెలంగాణను ప్రగతిలో పరుగులు పెట్టించారు.

> ఎన్నికల కోసం ఎదురు చూసిన కాంగ్రెస్, బీజేపీ రాజకీయ నిరుద్యోగులు అబద్దాల ప్రచారం, కుట్రలు, అలవికానీ హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. తెలంగాణ ఓటర్లు వారి మాటలు నమ్మితే మోసపోయే ప్రమాదం ఉన్నది. గత పదేండ్ల పాలనను ఒక్కసారి నెమరు వేసుకొని.. ఆలోచించి ఓట్లు వేయాల్సిన సందర్భం వచ్చింది. భారతదేశానికి ఇవాళ తెలంగాణ ఒక అభివృద్ధి మాడల్. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అతి తక్కువ సమయంలో తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందింది.

సమ్మిళిత, సమగ్రాభివృద్ధి సాధించింది. పరిపాలనలో మానవీయ కోణాన్ని అవిష్కరించిన కేసీఆర్.. బీడువారిన భూములను పచ్చని పంట పొలాలుగా తీర్చిదిద్దారు. నేటి తెలంగాణ శాంతి సామరస్యానికి ప్రతీక. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఒక్క మతకల్లోలం కూడా జరగలేదు. అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యం పాటిస్తూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ముందుకు వెళ్తున్నది. ఉమ్మడిరాష్ట్రంలో 2700 మెగావాట్ల విద్యుత్తు కొరత ఉండేది. విద్యుత్తు లేక పరిశ్రమలను వారంలో రెండు రోజులపాటు మూసివేసేవారు. తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండేది. సీఎం కేసీఆర్ సమూలమైన సంస్కరణల ద్వారా పూర్తిగా ఆ పరిస్థితులను మార్చివేశారు. విద్యుత్తు మిగులు సాధించాం. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రెండో స్థానానికి చేరింది. గత పదేండ్లలో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 118.2 శాతం పెరిగింది. తెలంగాణ జీఎస్డీపీ జాతీయ సగటుకు మించి 155.7 శాతం పెరిగింది. జీఎస్డీపీలో దేశంలోనే రెండో స్థానంలో ఉన్నది. తెలంగాణ ఏర్పాటయ్యే సమయానికి రూ.1,12,162

ఉన్న తలసరి ఆదాయం 2022-23 నాటికి రూ.3,14,732 కి పెరిగింది. తలసరి ఆదాయం పెరుగుదలలో ఇతర రాష్ట్రాలకు మించి దూసుకెళ్తున్నది. ఎన్ఎఫ్ హెచ్ఎస్ 2019-21 ప్రకారం సమానాదాయ పంపిణీలో తెలంగాణ నెంబర్‌వన్‌గా ఉన్నది.

2014లో రాష్ట్రం ఏర్పడినప్పుడు నెగెటివ్ వృద్ధిలోఉన్న తెలంగాణ 2022-23 నాటికి 15.7 శాతం వృద్ధి సాధించింది. చివరి గింజ వరకు పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది. రైతుబంధు పేరిట ఏటా ఎకరానికి రూ.10 వేల చొప్పున ఇప్పటివరకు 65 లక్షల మంది రైతులకు రూ.72,815 కోట్లు అందించారు. ఎక్కడా లేనివిధంగా రైతులకు ఉచిత తాగు, సాగునీరు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే. రైతాంగానికి 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్తు, ధరణి పోర్టల్ ద్వారా భూరికార్డుల కంప్యూటరీకరణ లాంటి విప్లవాత్మక మార్పులకు తెలంగాణ సాక్షీభూతంగా నిలిచింది. మిషన్ కాకతీయ కింద చెరువులు మరమ్మతు చేసుకోవడం వల్ల ఇవాళ రాష్ట్రంలో చెరువులు నిండుకుండల్లా మారి, భూగర్భజలాలు పెరగడమే కాకుండా మత్స్య సంపద కూడా పెరిగింది. ఒకప్పుడు సాగు విస్తీర్ణం 1.31 లక్షల ఎకరాలు ఉంటే.. ఇప్పుడు 2 కోట్ల పైచిలుకు ఎకరాలకు పెరిగింది. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది తెలంగాణ. 2014లో రూ.62 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర బడ్జెట్ ఇప్పుడు రూ.2 లక్షల 94 వేల కోట్లకు చేరుకున్నది. తాగునీటిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.36 వేల కోట్లు ఖర్చుచేసింది. మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ కల్పించారు. విద్యుత్తు రంగంలో రూ.38 వేల కోట్లు ఖర్చు చేశారు. 2014లో 7,778 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తయ్యేది. ఇప్పుడది 19,464 మెగావాట్లను ఉత్పత్తి చేసే సామర్థ్యానికి చేరుకున్నది.

తలసరి విద్యుత్తు వినియోగం 2,126 యూనిట్లకు చేరింది. ఇది దేశంలోనే అత్యధికం. 2014 నుంచి ఈ ఏడాది జనవరి వరకు రూ.3.31 లక్షల కోట్ల పెట్టుబడులతో 22,100 పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరుచేసింది. తద్వారా 22 లక్షల 36 వేల పరో క్ష ఉద్యోగాలను సృష్టించారు. 2014లో రాష్ట్రం నుంచి రూ.57 వేల కోట్ల విలువైన ఐటీ ఉత్పత్తులు ఎగుమతవ్వగా.. ఇప్పుడు రూ.2.41 లక్షల కోట్లకు చేరా యి. యాపిల్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్, అమెజాన్ వంటి బహుళజాతి కంపెనీలు సైతం తమ యూనిట్లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేశాయి. సీఎం కేసీఆర్ దూరదృష్టితోనే ఇదంతా సాధ్యమైంది. రూ.11 వేల కోట్లకుపైగా ఆసరా పథకం కింద 44 లక్షల మందికిపైగా అర్హులకు పింఛన్లు అందించారు. విద్యారంగంలో సమూల మార్పులు తీసుకువచ్చారు. 10 వేల మెడికల్ సీట్లను పెంచారు. ప్రతీ జిల్లా దవాఖానకు అనుబంధంగా మెడికల్ కాలేజీని ఏర్పాటుచేసిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కింది.

> ఉద్యమంలో చొరబడటం.. చేతిలోకి తీసుకోవడం..ద్రోహం చేయడం ఇదే 70 ఏండ్ల పాటు ఈ ప్రాంతంలో ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో కాంగ్రెస్ పోషించిన పాత్ర. ఒక్కరంటే ఒక్క నాయకుడు కూడా తెలంగాణకు చివరిదాక కట్టుబడిన దాఖలా లేదు. ఎవరో రేపిన ఉద్యమ వేడిని ఎన్నికల పెనంగా వాడేసుకోవడం, అధికారం దక్కగానే మాట మార్చేయడం తెలంగాణ కాంగ్రెస్ చరిత్ర అంతా ఇంతే! స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అటు దేశంలో, ఇటు తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ చేయని స్కాం అంటూ లేదు. అందుకే ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారు. అయినా ఆ పార్టీ తీరు మారలేదు.

తెలంగాణలో బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నది. అలాంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వొద్దని, కేవలం మూడు గంటలు ఇస్తే సరిపోతుందని వ్యాఖ్యానించడం ఆ పార్టీ రైతు వ్యతిరేకతను బయటపెట్టింది. ఇటీవల కర్ణాటకలో బీజేపీ మీదున్న వ్యతిరేకత పుణ్యమాని గెలిచింది. కానీ, తమ పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్టయిందని వారు తెలుసుకునేందుకు ఎంతో సమయం పట్టలేదు. కుర్చీలాటతో, సిగపట్లతో కాంగ్రెస్ పరువు బజారుకెక్కింది. ఏడాదికో ముఖ్యమంత్రిని మార్చిన చరిత్ర కలిగిన పార్టీలో ఏదైనా జరగొచ్చునని చెప్పుకొంటున్నారు కన్నడిగులు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా అనాదిగా జరిగే తంతు ఇదే. సీఎంలను గద్దెదింపేందుకు అల్లర్లు సృష్టించిన హీనచరిత్ర కాంగ్రెస్‌ది. అలాంటి కాంగ్రెస్ ఇప్పుడు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అలవికానీ హామీలతో మభ్యపెడుతున్నది. ప్రజలారా ఆలోచించండి మోసపోతే.. గోసపడుతం.

బచ్చు శ్రీనివాస్
93483 11117

అధికార దాహాన్ని ఓడిద్దాం

> తెలంగాణలో అధికారంలోకి రావడమే ఏకైక ధ్యేయంగా ప్రతిపక్షాల అధికార ఆరాటం ఎక్కువైంది. తాము ఏం చేశామో చెప్పుకోకుండా, రేపటి భవిష్యత్తులో తెలంగాణను ఏం అభివృద్ధి చేస్తామో స్పష్టత లేకుండా ఆర్భాట ప్రచారాలు చేస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్, పార్టీల అస్పష్టమైన నిర్ణయాలు ప్రజలకు అర్థం కాకపోవడంతో, ఇప్పుడు ప్రతిపక్షాలు కొత్త రాగం ఎత్తుకున్నాయి. తెలంగాణలో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉందని అబద్ధపు ప్రచారాన్ని సృష్టిస్తున్నాయి. వాస్తవానికి ఇదంతా కేసీఆర్ మూడోసారి సీఎం అవుతున్నాడనే అక్కసు అని స్పష్టంగా తెలంగాణ ప్రజలకు అర్థమవుతుంది.

ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి అధికారం చేపట్టి, దక్షిణ భారతదేశంలో ఓ బలమైన శక్తిగా భవిష్యత్తులో భారతదేశానికి నాయకత్వం వహించే స్థాయికి ఎదిగే అవకాశం ఉన్నది. ఒకవేళ అదే గనుక జరిగితే తెలంగాణలో, అటు దేశంలో తమ ఆటలు సాగవనే అంచనాకు రెండు జాతీయ పార్టీలు వచ్చాయి. ఎలాగైనా ఈసారి కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టి ఆయన ఉనికి కొంత తగ్గిద్దామనే భ్రమలో విపక్ష పార్టీలు ఉన్నాయి. అందుకోసం, వివిధ అబద్ధపు మాటలు సృష్టిస్తూ, తెలంగాణ ప్రజల్లో కొంత అయోమయాన్ని పెంచే పనిలో కార్యాచరణను మొదలుపెట్టాయి. అయినా ఆ అబద్ధపు మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరు. కేసీఆర్‌ను ఎదుర్కోవటం ఆషామాషీ విషయం కాదని వారికి స్పష్టంగా తెలుసు. అందుకే అబద్ధపు ఆరోపణలతో బీఆర్ఎస్ పై దుష్ప్రచారం చేయాలని చూస్తున్నా ప్రజల నుంచి వారికి మిశ్రమ స్పందనే వస్తున్నది.

తెలంగాణ ప్రాంతం అధ్వానంగా మారడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీనే. ఆనాడు నాయకత్వ లేమి అనే కారణంతో బలవంతంగా ఆంధ్రతో కలిపిన నాటి నుంచి, మలి విడత తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మ బలిదానాల వరకు కాంగ్రెస్సే కారణం. తెలంగాణ మలివిడత ఉద్యమం కేసీఆర్ నాయకత్వంలో ఉధృతమవుతున్న నేపథ్యంలో కేసీఆర్ అనే రాజకీయ శక్తితో ఆనాడు పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చి సుమారు పదేండ్లు... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయకుండా... తెలంగాణ ఉద్యమాన్నే నిర్వీర్యం చేయాలనే అతి పెద్ద కుట్రకు దారితీసింది కాంగ్రెస్. అది గమనించిన కేసీఆర్ కాంగ్రెస్ కపట నీతిని గ్రహించి, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేశారు. తన బలిదానమే తెలంగాణ విజయం కావాలని ఆమరణ నిరాహారదీక్షకు దిగితే... తెలంగాణ ఇస్తున్నామంటూ ప్రకటన చేసి.. పది రోజులు గడవక ముందే కృత్రిమ ఉద్యమ సాకుతో తెలంగాణ ప్రకటనను వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజల ఆకాంక్షపై మరోసారి నీళ్లు చల్లారు. ఇలా వీలైనంత తెలంగాణను అడ్డుకునే ప్రయత్నమే చేశారు. సబ్బండ వర్గాలను ఏకం చేసి.. చావుకు తను ముందు నిలబడి చేసిన ఉద్యమంలో కేసీఆర్ తెలంగాణను సాధించి ప్రజల ఆకాంక్షను సాకారం చేశారు.

> తొలిసారి 2014లో ఉద్యమ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి ఉద్యమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తూ వస్తున్నారు. తెలంగాణలో ఆరు సూత్రాల పథకం అమలు చేస్తామని 60 ఏండ్ల మోసానికి పాల్పడి, నేడు ఆరు గ్యారెంటీలంటూ తెలంగాణలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది. 610 జీవో అమలు చేస్తామని, తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ వారికే ఉద్యోగాలు ఇస్తామని ఒక్కటా, రెండా.. రాజకీయ అధికారం కోసం తెలంగాణ ప్రాంతాన్ని ఆశల పునాదుల మీద ఉంచి తెలంగాణ ను ఎడారిగా మార్చిన చరిత్ర కాంగ్రెస్ ది.

తెలంగాణ ఇచ్చింది మేమే... అంటూ మరో ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ... మలివిడత ఉద్యమం మండితే గానీ... ఇవ్వలేదనే సంగతి మరిచిపోయింది. తెలంగాణను అణువణువునా ఆగం జేసిన పార్టీ కాంగ్రెస్. అటువంటి కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తెలంగాణకు మాది గ్యారెంటీ అనడాన్ని తెలంగాణ ప్రజలు నమ్మడం లేదు. ఆ ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజల బతుకులు మారవని... తెలంగాణ ప్రజలకు స్పష్టంగా అర్థమైంది. ఉద్యమ నాయకుని నాయకత్వమే తెలంగాణకు శ్రీ రామ రక్ష అంటూ తెలంగాణ ప్రజలు స్పష్టతకు వచ్చారు. తాము ఆకట్టుకునే ప్రకటనలు చేసినప్పటికీ తెలంగాణ ప్రజలు నమ్మడం లేదని అబద్ధపు ప్రచారంతో లబ్ధిపొందాలని చూస్తుంది కాంగ్రెస్ పార్టీ..

> మరోవైపు బీజేపీ తమ అధినాయకత్వాలను దింపి... ఎన్నికల కోసం హడావుడి చేయిస్తున్నది. పదేండ్లు పసుపు బోర్డును పట్టించుకోని నరేంద్ర మోదీ ఎన్నికల సమయానికి ఇందూరుకు వచ్చి పసుపు బోర్డు ప్రకటన చేసి.. కేసీఆర్ కుటుంబంపై అందమైన అబద్ధాలతో ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేసినప్పటికీ ఇక్కడ ఫలించలేదు. తెలంగాణ పై విషం చిమ్ముతూ తెలంగాణ ఏర్పాటును పదే పదే మోదీ వ్యతిరేకిస్తూనే ఇక్కడ అధికారం కోసం ఆరాటపడుతున్నారు.

తెలంగాణ ఇప్పుడు దశాబ్దాల చరిత్ర ఉన్న జాతీయ పార్టీలను ఢీకొట్టే స్థాయికి దశాబ్ద కాలంలోనే ఎదిగింది. ఈ ఉన్నతిని ఇప్పుడు దెబ్బతీయకుంటే కేసీఆర్ అనే రాజకీయ శక్తి భారతదేశ రాజకీయాల్లో సంచలనంగా మారుతుందనే భయం జాతీయపార్టీలకు పట్టుకున్నది. పరిపాలన ఇబ్బందులను, న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొంటూ, కేసీఆర్ ముందుకు సాగుతున్నారు. ఈ మధ్యనే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించారు. ఇటువంటి శాశ్వత పథకాలను ప్రారంభిస్తూ... తెలంగాణ సంక్షోభాన్ని సుభిక్షం చేస్తున్నారు. అటువంటి కేసీఆర్‌ను ఓడించాలంటూ.. మాట్లాడే వారి అధికార దాహాన్ని తెలంగాణ సమాజం పసిగట్టాల్సిన అవసరం ఉన్నది. వారి అధికార దాహానికి తెలంగాణ వేదికగా కాకుండా చూడాల్సిన అవసరం ఉంది.

సంపత్ గడ్డం
7893303516

ప్రజా ప్రగతికి ఆదర్శం

> కొంతమంది మిత్రులు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గమ్మత్తుగా విమర్శిస్తున్నారు. కేసీఆర్ ప్రజలను కలిసే అవకాశం ఇవ్వరు. ఎవ్వరికీ అందుబాటులో ఉండరు అని, అలాగే కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రులు ప్రజలకు అందుబాటులో ఉండేవారని.

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను కలిసే అవకాశం ఇవ్వరు. ప్రజల సమస్యలు వినరు. కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రులు అందుబాటులో ఉండేవారు.. ఇవ్వన్నీ నిజమే కావచ్చు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రజలు నేరుగా సీఎంను కలిసే అవకాశం ఉండేది నిజమే. కానీ, నాకు బాగా గుర్తు, మీకు ఎంతవరకు అవగాహన ఉందో లేదో నాకు తెల్వదు. ఆ సమయంలో సీఎంను కలిసిన సామాన్యులు ఆయనకు చెప్పిన సమస్యలేంటో మీకు తెలుసా? ఆ రోజుల్లో 200, 250 రూపాయల పింఛన్ ఇస్తే, ఆ డబ్బులు కూడా రాకపోయేవి. పింఛన్ కోసం అప్లై చేసుకుంటే అప్లై కూడా కాక పోయేది. వాటికి కూడా లంచాలు అడిగే వారు. ఆ విషయాలపై వినతిపత్రాలు ఇచ్చి, వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేయటం కోసం ప్రజలు సీఎం ను కలిసేవారు.

> రెండోది ఆ కాలంలో రైతులకు విపరీతమైన కరెంటు సమస్య ఉండేది. కరెంటు వస్తే కరెంటు మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. కొత్త వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు కావాలంటే ఇంజినీర్లకు లంచాలు ఇచ్చేంతవరకు వచ్చేవి కావు, వాటి కోసం రైతులు తలా ఇన్ని పైసలు వేసుకుని వారికి ఇచ్చేవారు. అలాంటి సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేయటం కోసం రైతులు వెళ్లేవారు.

ఇక మంచినీళ్ల సమస్యలు, నీళ్ల కోసం ఆడవాళ్లు బిందెలు పట్టుకొని బాయిల దగ్గరికి కిలోమీటర్లు ప్రయాణించి నీళ్లు తెచ్చుకునేవారు. అలాగే ఒకవేళ అందుబాటులో కొళాయిలు ఉంటే వాటి ముందు వందల కొద్ది మహిళలు బిందెలు పట్టుకొని ఉండేవారు. ఆ కుళాయిల నుంచి మంచినీళ్లు వచ్చేవి కాదు. ఇలాంటి సమస్యలు పరిష్కరించాలని ఆ రోజు ముఖ్యమంత్రిని కలిసేవారు. ఇలాంటివే చాలా ఉండేవి. అయితే ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి సమస్యలు ఎక్కడున్నాయి చెప్పండి?

తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తున్నది. సమయాన్ని బట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సమస్యలు తెలుసుకుంటూనే ఉన్నారు. వారిని వ్యక్తిగతంగా కలవకపోయినా అధికారులతోటి ఎప్పటికప్పుడు రివ్యూ మీటింగ్‌ల ద్వారా ప్రజలకు దగ్గర అవుతూనే ఉన్నారు. ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలు అందిస్తూనే ఉన్నారు. ఇలాంటి సమయంలో ఇవన్నీ గమనించకుండా విష ప్రచారం చేయడం సరైంది కాదు.

> కాంగ్రెస్ పార్టీ అంటేనే కమీషన్ల పార్టీ. ఇది అందరికీ తెలిసిందే. 60 ఏండ్ల పాలనలో ఏం చేసిందో అందరికీ తెలుసు. చాలామంది 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనను 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనతో పోల్చటం సరికాదు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధి కేవలం తొమ్మిదేండ్లలో జరిగింది. ఆ లెక్కలు ఒకసారి చూడండి.ఆలోచించి ఓటు వేయండి, ఆవేశంతో కాదు.

సురేందర్ తాళ్లపల్లి
9849799893

మోదీని ఎమ్మార్పీఎస్ విశ్వసించేనా?

> 1994 జూన్ 7న పిడికెడు మందితో మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) ను స్థాపించారు. మనదేశ సామాజిక సంక్లిష్ట కుల వ్యవస్థలో మాదిగలకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా గత మూడు దశాబ్దాలుగా అవిశ్రాంతపోరాటం చేశారు. ముఖ్యంగా రిజర్వేషన్లలో మాదిగలకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా మాదిగలందరినీ ఏం చేసి ఆత్మగౌరవ ప్రతీకగా అనేక ఉద్యమాలు చేశారు. మాదిగలను ఏ.బీ.సీ.డీ.లు గా వర్గీకరించినట్లయితేనే తమకు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తద్వారా రాజకీయ చైతన్యంతో రాజ్యాధికారాన్ని చేపట్టి తమ తలరాతను తామే మార్చుకొనే రోజు వస్తుందని మాదిగలకు భరోసా కలిపించారు. మాదిగలకు గతంలో లేని రాజకీయ/జాతి చైతన్యాన్ని,మాదిగ జాతి స్పృహను అనేక సభలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి వారిలో ఆత్మవిశ్వాసం కల్పించారు. ఆయన నాయకత్వంలో ఉద్యమ బాట పట్టిన అనేకమంది మాదిగ సోదరులు తమ అమూల్య ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారు.

ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో అంతిమంగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో హైదరాబాద్‌లో విశ్వరూప మహాసభను భారత ప్రధాని నరేంద్ర మోదీతో ఏర్పాటు చేయించటం చరిత్రలో చెరగని ఒక మైలు రాయి. ఈసభలో మాదిగలకు సరైన న్యాయం జరిగేలా పార్లమెంటులో చట్టం చేస్తానని మోదీ ప్రకటన చేస్తాడని లక్షలాదిమంది మాదిగలు ఆశగా ఎదురు చూశారు. రాజ్యాంగ సవరణ చేస్తే 30 ఏండ్ల పోరాటానికి స్వస్తిపలికే ఒక నవోదయం వస్తుందని అందరూ ఆశించారు. కానీ,మోదీ వారి ఆశలను మరోసారి వమ్ము చేశారు. దళిత ఉద్యమ జ్వాలలపై నీళ్లు కుమ్మరించారు.

ఈ సమస్య పరిష్కారానికి కాలయాపన చేసే మరో కమిటీని వేస్తానని మరో బూటకపు వాగ్దాన ప్రకటనతో ఒక్కసారిగా మాదిగ సోదరులు నిర్ఘాంతపోయారు. నిరాశతో శాపనార్థాలతో వెనుదిరిగారు. అయితే,మోదీ రాజకీయ ప్రస్థానం తెలిసిన వారికి,ఆయన రాజకీయ ఎత్తుగడలు,గత చరిత్ర ఎరిగిన వారికి ఆయన వాగ్దానాలలో ఎంత మోసం ఉందో ఇట్టే పసిగట్ట గలరు. ఈ విషయాలను మరింత లోతుగా చర్చిద్దాం.

> మోదీ ప్రకటనతో మందకృష్ణ మాదిగ ఏం ఆశించారు? ఏం సాధించారు? అశేష మాదిగ సోదరుల భవిష్యత్తు ఏం కానున్నది? మోదీ/బీజేపీ వాగ్దానాలలో మర్మం ఏమిటి? తెలుసుకొనే ప్రయత్నం చేద్దాం.

మాదిగల ఆత్మగౌరవ పోరాటం, వారి డిమాండ్లే మిటో మోదీకి గత పదేండ్లుగా తెలియదనుకోవాలా? నిజానికి మోదీకి చిత్తశుద్ధి ఉంటే పదేండ్ల పార్లమెంట్‌లో మెజారిటీ ఉన్న బీజేపీ వర్గీకరణ బిల్లు ఎందుకు ప్రవేశ పెట్టలేదు? ఇప్పటికే తాను అనుకున్న బిల్లులను పార్లమెంటులో చర్చలు లేకుండానే పాస్ చేయించుకోగలిగిన మోదీ ఈమాదిగల వర్గీకరణ విషయం వచ్చేసరికి మరో కమిటీ విచారణ అవసరం వచ్చిందా? గత రిపోర్టుల ఆధారాలు సరిపోవా? లేదా మాదిగలకు రిజర్వేషన్లలో అన్యాయం జరిగిందని ఆయన వ్యక్తిగతంగా విశ్వసించటం లేదా? ఇంతకాలం మాదిగ సమస్యలు పట్టని మోదీకి ఇప్పుడే జ్ఞానోదయమైందని అనుకోవాలా?

తరచిచూస్తే,తెలంగాణాలో,ఇతర రాష్ట్రాలలో జరిగే ఎన్నికల్లో మాదిగల ఓట్ల కోసమే మోదీ ఈ కొత్త డ్రామా ఆడారు. ఆ ట్రాప్‌లో మందకృష్ణ మాదిగ అమాయకంగా చిక్కుకున్నారా? లేక తెలిసే ఇరువురు కలిసి మాదిగజాతి ఓట్లను గంపగుత్తగాదండుకునేందుకు మరో నాటకానికి తెరలేపారా? ఇదివరకే,ఈ సమస్యపై అనేక కమిటీల సానుకూల రిపోర్టులు ఉండగా, మరో కమిటీ అవసరం ఏమొచ్చింది? అనవసర కాలయాపన తప్ప దానితో కొత్తగా మాదిగలకు ఒరిగేదేమున్నది?

మాదిగ సోదరులారా ఇకనైనా మేల్కొనండి, మాదిగల ఆత్మగౌరవాన్ని బీజేపీకి లోపాయికారిగా తాకట్టు పెడుతున్న మందకృష్ణ మాదిగ వైఖరిని ఖండించండి. మోదీ బూటకపు మాటలకు, ఆశగొలిపే వాగ్దానాలకు మరోసారి మోసపోకండి. ఒకటికి పది సార్లు ఆలోచించండి. మందకృష్ణ మాదిగ తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కునేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నాడో మాదిగ సోదరులు బాగా ఆలోచించి మీ భవిష్యత్తును మీరే హేతుబద్ధంగా నిర్ణయించుకోండి. ఎంతోమంది మాదిగ సోదరులు మందకృష్ణపై నమ్మకంతో ఉద్యమం కోసం ఎంతో విలువైన కాలాన్ని,ప్రాణాలను బలిపెట్టారు. చివరకు 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటానికి ఏ గతి పట్టనున్నదో మరొకసారి ఆలోచన చేయండి.

అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో అనేక సవరణలు చేస్తూ దాని మౌలిక లక్ష్యాలను,ఆదర్శాలను కాలరాసే క్రమంలో ఆరెస్సెస్ కనుసన్నలలో నడిచే బీజేపీ పైపు మాదిగలను నడిపించే కుట్ర జరుగుతుంది. లక్షల ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అమ్ముకున్న బీజేపీ ప్రభుత్వం ఉన్న రిజర్వేషన్ల లక్ష్యాలనే దెబ్బతీసింది. బీజేపీ పదేండ్ల పాలనలోనే నూటికి 85 శాతం ప్రభుత్వ రంగసంస్థలు ప్రైవేట్ పరం అయ్యాయి. ఇక ఆ ప్రైవేట్ రంగం లో రిజర్వేషన్ల కోటా ఏకోశాన ఉండవుగాక ఉండవు.

ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపైన దాడులు 300 రెట్లు పెరిగాయి. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) లెక్కల ప్రకారం 45,398 సంఘటనలు జరిగితే 2023 నాటికి 50,900 కు దాడులు పెరిగాయి. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని నీరుగార్చటానికి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించకుండా నీతిఆయోగ్‌ను వాడుకున్నది. దళితులు జాబ్ కార్డులు పొంది ఉపాధి పనికి వెళ్తున్న వారికి రూ.1.18 లక్ష కోట్ల నుంచి 63 వేల కోట్లకు బడ్జెట్‌ను తగ్గించి వేసింది. దీంతో దళితుల నోటికాడి బుక్క లాగేసింది. జనాభాలో సుమారు 70 శాతం ఉన్న బీసీల కులగణనను చేపట్టబోమని బీజేపీ ప్రభు త్వం సుప్రీ